**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:184 | volume: 1, Issue:184 | ఆదివారం 01 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## సునేత్ర పవార్‌కు ప్రధాని శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ:**మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పదవిని చేపట్టిన తొలి మహిళగా సునేత్ర పవార్ చరిత్ర సృష్టించారని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆమె అంకితభావంతో పని చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు.మహారాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సునేత్ర పవార్ కీలక పాత్ర పోషిస్తారని ప్రధాని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆమె నిరంతరం శ్రమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల నాయకత్వానికి ఇది ఒక ప్రేరణగా నిలుస్తుందని కూడా వ్యాఖ్యానించారు.దివంగత అజిత్‌దాదా పవార్ చూపిన దృష్టి, ఆశయాలను సునేత్ర పవార్ నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన కలలు కన్న అభివృద్ధి లక్ష్యాలను సాకారం చేయడంలో ఆమె కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు.మహారాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కొత్త బాధ్యతల్లో సునేత్ర పవార్ విజయం సాధించాలని కోరుతూ, ఆమె పాలన రాష్ట్రానికి మరింత పురోగతిని తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ తన సందేశంలో స్పష్టం చేశారు.

## భారత్ రష్యా ఎఫ్‌జీఎఫ్‌ఏ చర్చలు కీలక దశకు




**న్యూఢిల్లీ:**భారత్–రష్యా మధ్య ఐదో తరం యుద్ధవిమానాల (ఎఫ్‌జీఎఫ్‌ఏ)పై చర్చలు నిర్ణాయక దశకు చేరుకున్నాయి. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సు–57ఈ స్టెల్త్ యుద్ధవిమానాలను భారత్‌లోనే తయారు చేయడానికి ఇరు దేశాలు సాంకేతిక స్థాయిలో ముందడుగు వేస్తున్నాయి. ఇది రెడీమేడ్ కొనుగోలు కాకుండా, స్టెల్త్ యుద్ధవిమానాల రంగంలో భారత్ స్వాధీనాన్ని పెంచే కీలక మలుపుగా విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ ఒప్పందం కింద భారత్‌లో తయారయ్యే సు–57 యుద్ధవిమానాల్లో భారతీయ మిషన్ కంప్యూటర్లు, అవియానిక్స్, సురక్షిత డేటా లింకులు సమగ్రంగా కలపనున్నారు. భారత వైమానిక దళానికి అనుకూలంగా అస్త్రా, రుద్రం, సావ్ వంటి దేశీయ ఆయుధాలతో పాటు భవిష్యత్‌లో అభివృద్ధి చేసే స్వదేశీ ఆయుధాలకు పూర్తి అనుకూలత కల్పించనున్నారు. ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థలు, సెన్సర్ ఫ్యూజన్ లాజిక్, యుద్ధ సాఫ్ట్‌వేర్‌పై పూర్తి నియంత్రణ భారత్ చేతిలోనే ఉండనుంది.ఈ ప్రాజెక్ట్‌లో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నాసిక్ కేంద్రం ప్రధాన తయారీ కేంద్రంగా మారే అవకాశం ఉంది. రష్యా ఈ ప్రాజెక్ట్‌లో లోతైన సాంకేతిక బదిలీకి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. స్వదేశీ ఏఎంసిఎ యుద్ధవిమాన ప్రాజెక్ట్ పూర్తయ్యేలోపు సు–57ను సామర్థ్య వృద్ధి సాధనంగా ఉపయోగించుకోవాలన్నది భారత వ్యూహంగా కనిపిస్తోంది. ఇది పాశ్చాత్య దేశాల యుద్ధవిమానాలపై ఆధారాన్ని తగ్గిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో భారత్ చర్చా బలాన్ని పెంచుతుందని రక్షణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ పరిణామం భారత్ ఆయుధాల కొనుగోలుదారుడి స్థానం నుంచి, తదుపరి తరం గగన యుద్ధ సామర్థ్యాలను సంయుక్తంగా రూపొందించే దేశంగా మారుతున్నదానికి స్పష్టమైన సంకేతంగా భావిస్తున్నారు.

## యూరోఫైటర్ టైఫూన్‌కు చారిత్రక మైలురాయి



**బ్రస్సెల్స్:**ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న యూరోఫైటర్ టైఫూన్ యుద్ధవిమానాలు లక్ష గంటల విమాన ప్రయాణాన్ని పూర్తి చేసి చారిత్రక మైలురాయిని చేరుకున్నాయి. ఆధునిక బహుముఖ సామర్థ్యాలున్న యుద్ధవిమానంగా గుర్తింపు పొందిన ఈ విమానం, గగనతల రక్షణలో కీలక ఘట్టాన్ని నమోదు చేసింది. యూరోఫైటర్ టైఫూన్ నాటో మరియు మిత్ర దేశాల గగన రక్షణ వ్యవస్థలో ప్రధాన స్థంభంగా కొనసాగుతోంది. వేగవంతమైన ప్రతిస్పందన, ఆధునిక సాంకేతికత, బహుముఖ ఆపరేషన్ సామర్థ్యాలతో ఈ యుద్ధవిమానాలు ఆకాశ భద్రతను నిరంతరం కాపాడుతున్నాయి. సంక్లిష్టమైన భద్రతా సవాళ్ల మధ్య కూడా ఈ విమానం విశ్వసనీయతను నిరూపించుకుంటోంది.బ్రిటన్, జర్మనీ, స్పెయిన్, ఇటలీ వంటి యూరోప్ మిత్రదేశాల సంయుక్త సహకారంతో అభివృద్ధి చేసిన యూరోఫైటర్ టైఫూన్, అంతర్జాతీయ రక్షణ భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. దేశాల మధ్య సాంకేతిక సమన్వయం, శిక్షణ, ఆపరేషనల్ సమగ్రతకు ఇది ఉదాహరణగా భావిస్తున్నారు.లక్ష గంటల విమాన ప్రయాణం పూర్తవడం యూరోఫైటర్ టైఫూన్ సామర్థ్యాలకు, నిర్వహణ ప్రమాణాలకు, పైలట్ల నైపుణ్యానికి సాక్ష్యంగా నిలుస్తోంది. భవిష్యత్తులో కూడా గగనతల భద్రతలో ఈ యుద్ధవిమానాలు కీలక పాత్ర పోషిస్తాయని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వర్ధన్నపేట, స్టేషన్ ఘనపూర్‌లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం



- సర్వే ఆధారంగానే టికెట్లు, బీఫామ్‌లు...
- రెండు మున్సిపాలిటీల్లో చైర్మన్ పీఠం ఖాయం...
- కార్యకర్తలే పార్టీ బలం: మంత్రి పొంగులేటి...

**వర్ధన్నపేట, జనవరి 31:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేట, స్టేషన్ ఘనపూర్‌లలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, లికడియం శ్రీహరిలితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. సర్వేలో మెరుగైన ఫలితాలు సాధించే వారు, ప్రజాదరణతో గెలిచే అవకాశాలు ఉన్నవారికే పార్టీ పరంగా టికెట్లు కేటాయించి బీఫామ్‌లు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. వర్ధన్నపేట, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీల్లో వందశాతం కాంగ్రెస్ అభ్యర్థులే గెలుస్తారని, రెండు చోట్ల చైర్మన్ పీఠాన్ని తప్పకుండా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేసిన మంత్రి, అదే ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికల్లో కూడా పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలకు ఇచ్చే ప్రతి హామీని నెరవేర్చి, అభివృద్ధి బాధ్యతను తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలతో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలే అంశాలు



**హైదరాబాద్:**తెలంగాణ మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలే ప్రధాన అంశాలుగా నిలవనున్నాయని బీజేపీ సీనియర్ నేత ఎన్. రాంచందర్‌రావు పేర్కొన్నారు. ఈరోజు రాష్ట్ర రాజకీయాల్లో ఎలక్షన్ ఇన్చార్జ్‌లతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల దైనందిన సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.రానున్న ఎన్నికల్లో ప్రజల ముందుకు బీజేపీ బలమైన ఎజెండాతో వెళ్తుందని రాంచందర్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో బిజిలీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, పట్టణ పాలనపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయి కార్యకలాపాలు సమగ్రంగా చేపట్టి, పార్టీ బలాన్ని మరింత పెంచాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, బాధ్యతాయుత పరిపాలన లక్ష్యంగా బీజేపీ ముందుకెళ్తోందని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం చెబుతారని, అభివృద్ధి, సమర్థ పాలన కోరుకునే ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## ఘనంగా ఐవిజన్ యూత్ పార్లమెంట్ గ్రాండ్ ఫైనల్



**హైదరాబాద్:**హైదరాబాద్‌లోని బాబు జగ్జీవన్ భవన్‌లో ఐవిజన్ యూత్ పార్లమెంట్ 2025 గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువతలో ప్రజాస్వామ్య విలువలు, చట్టసభల పనితీరుపై అవగాహన పెంపొందించడమే యూత్ పార్లమెంట్ లక్ష్యమని మంత్రి తెలిపారు.యూత్ పార్లమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు అందించి సత్కరించారు. విద్యార్థుల ఉత్సాహం, ఆలోచనల పరిపక్వత భవిష్యత్ నాయకత్వానికి పునాది వేస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యువత సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌లో ప్రత్యేక ఇంధనంతో భారత సైన్యానికి వ్యూహాత్మక ఆధిక్యం



**న్యూఢిల్లీ:**ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎత్తైన సరిహద్దు ప్రాంతాల్లో వ్యూహాత్మక ఆధిక్యం సాధించేందుకు భారత సైన్యం ప్రత్యేక ఇంధనమైన ఎల్‌ఎస్‌ఎల్‌ఏ ఎస్‌కేఓ (లో సల్ఫర్ లో అరొమాటిక్స్ సూపీరియర్ కెరోసిన్ ఆయిల్)ను వినియోగించింది. ఈ ఇంధనం అత్యంత కఠిన వాతావరణ పరిస్థితుల్లో సైనిక ఆపరేషన్లకు కీలకంగా మారినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి.సాధారణ ఇంధనాల వలన పొగ ఏర్పడి సైనికుల స్థావరాలు శత్రు నిఘాకు కనిపించే ప్రమాదం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక ఇంధనాన్ని తయారు చేయగల సామర్థ్యం ఉన్న ఏకైక యూనిట్‌గా గువాహటి రిఫైనరీ నిలిచింది. రికార్డు సమయంలో 19 వేల మెట్రిక్ టన్నుల ఎల్‌ఎస్‌ఎల్‌ఏ ఎస్‌కేఓను సరఫరా చేసి ముందు వరుసలోని సైనికుల సన్నద్ధతను నిర్ధారించిందని అధికారులు తెలిపారు. ఈ సరఫరా దేశ రక్షణలో కీలక మైలురాయిగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలు బెజ్జంకిలో ప్రారంభం




**బెజ్జంకి, జనవరి 31(మన వార్త ప్రతినిధి )**సీఎం కప్ క్రిడా పోటీలు క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ అన్నారు.శనివారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో బెజ్జంకి మండల స్థాయిలో జరిగే సీఎం క్రీడా పోటీలను మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి కృష్ణ,మండల స్థాయి అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని, వారి యొక్క ప్రతిభను చాటెందుకు సీఎం క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.బెజ్జంకి మండలం లోని ఆయా గ్రామాల క్రీడాకారులు మండల,జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మన బెజ్జంకి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కడివేర్గు ప్రవీణ్, బెజ్జంకి ఎస్సై సౌజన్య, ఎంఈఓ మహతి లక్ష్మి,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ

**-ఒక మహిళ రాజకీయంగా ఎదగటం చూడలేకనే నందిని విక్రమార్క పై ఆరోపణలు చేస్తున్న తాతా మధు...**

**మధిర, జనవరి 31( మన వార్త):** ఈరోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ అవినీతి కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ అని ఈ విషయాన్ని స్వయంగా మీ అధినాయకుడు కుమార్తె పత్రికా ముఖంగా ప్రకటించిన విషయం తాతా మధు గుర్తు లేదా అన్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు ఆమె సతీమణి మల్లు నందిని విక్రమార్క పై మాట్లాడే స్థాయి తాత మధు కు కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కానీ లేదు అన్నారు.. రాష్ట్రం లో మీ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అణచివేశారని మహిళలంటే చులకన భావన బిఆర్ఎస్ పార్టీలో ఉందని మధిర ప్రాంతం నుంచి ఒక మహిళ రాజకీయ ఎదుగుదల చూడలేకనే నిందారోపణలు చేస్తున్నారని అన్నారు. మధిర మున్సిపాలిటీ అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిసి బిఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్ పదవికి పోటీ చేయడానికి భయపడుతూ తప్పుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎవరినీ భయపెట్టాల్సిన అవసరం కానీ డబ్బు పెట్టి కొనవలసిన అవసరం కానీ లేదని అన్నారు. పది సంవత్సరాలు మున్సిపాలిటీలో ఒక్క పని కూడా చేయకుండా నిధులను పక్కదారి మళ్లించిన బిఆర్ఎస్ పార్టీ ఆనాడు మధిర మున్సిపాలిటీ అభివృద్ధి చేసి ఉంటే ఈరోజు మధిర మున్సిపాలిటీ ఇంత దీనస్థితిలో ఉండేది కాదు అన్నారు. మధిరలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసింది ఏమీ లేదని వారు చెప్పుకుంటున్న అభివృద్ధి పథకాలు అన్ని ఎమ్మెల్యే గా, ప్రతి పక్షనాయకుడు గా మల్లు భట్టి విక్రమార్క తీసుకొచ్చినవేనని అన్నారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని మధిర మున్సిపాలిటీలో ఓటు అడుగుతున్నారని ప్రశ్నించారు.. మధిరలో ఓటు అడిగే హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని మధిర అభివృద్ధి మల్లు భట్టి విక్రమార్క తోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని మధిరను అభివృద్ధి చేయగల నాయకుడు మల్లు భట్టి విక్రమార్క అని అన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, పత్తేపరపు సంగయ్య, ఆవుల కిరణ్ పట్టణ కాంగ్రెస్ నాయకులు సువర్ణ కంటి రామకృష్ణ, మైలవరపు చక్రి, షేక్ గౌసుద్దీన్ మొదలగువారు పాల్గొన్నారు



# బెజుగామ గ్రామంలో విద్యుత్ శాఖ ప్రజా బాట



**-విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం...**
**-ఏడీఈ జగదీష్...**

**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** బెజుగామ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట (గ్రామ సభ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుత్ శాఖ ఏడీఈ జగదీష్ మరియు ఏఈ మారుతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఈ జగదీష్ మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికే ఈ గ్రామ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు మరియు గ్రామస్థులు విద్యుత్ వాడకంలో తగు జాగ్రత్తలు పాటించాలని, స్టార్టర్లు మరియు విద్యుత్ తీగలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు, కొత్త కనెక్షన్లు, మరియు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఈ మారుతి మాట్లాడుతూ గ్రామస్థులు తమ దృష్టికి తీసుకువచ్చిన విద్యుత్ సరఫరా అంతరాయాలు, వంగిన స్తంభాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు, లైన్ మెన్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న సెస్ డైరెక్టర్



**మనవార్త ముస్తాబాద్ జనవరి 31**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు శనివారం రోజున సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొరాయిపల్లి ఉప సర్పంచ్ పల్లె ఆనంద్, కంపాల్లి శ్రీనివాస్, చికోడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, గూడూరి భరత్ తదితరులు పాల్గొన్నారు

# వర్గల్ క్షేత్రంలో వైభవంగా శని త్రయోదశి మహోత్సవం



**-ఘనంగా 35వ వార్షికోత్సవ వేడుకలు...**

**వర్గల్ మండల్ 31 మన వార్త ప్రతినిధి** తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శనివారం శని త్రయోదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు 35వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సిద్ధాంతి చంద్రశేఖర శర్మ ప్రసంగిస్తూ శని దేవుడి ప్రసన్నం చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయని, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు తొలగుతాయని స్పష్టం చేశారు. శని దోష నివారణ నిమిత్తం స్వామివారికి తైలాభిషేకంతో పాటు నల్లటి నువ్వులు, నల్ల వస్త్రం అర్పించడం ద్వారా అష్టమ శని దోషం నుండి ఉపశమనం పొందడానికి శని త్రయోదశి అత్యంత పవిత్రమైనదని తెలిపారు. లోక కళ్యాణార్థమై నిర్వహించిన శని త్రయోదశి మహోత్సవంలో వెయ్యికి పైగా అభిషేకాలు జరగగా, ఆలయ కమిటీ ప్రత్యేక కృషి ఫలితంగా శ్రీ వసంత పంచమి వేడుకలను వైభవంగా జరుపుకున్నట్లు సిద్ధాంతి చంద్రశేఖర శర్మ తెలిపారు. ముఖ్యంగా వార్షికోత్సవ సంబరాల సందర్భంగా ఆలయ సముదాయాన్ని నిర్వాహకులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా, ఈ మహోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

# సిరికొండ ఎంఆర్ఓ రవీందర్ రావు చిన్నవాల్గోట్ గ్రామ ప్రజలకు పలు సమస్యల గురించి అవగాహన కార్యక్రమం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) జనవరి 31** సిరికొండ మండలం చిన్న వాల్గొట్ గ్రామంలో సిరికొండ మండల్ ఎమ్మార్వో రవీందర్ రావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద గ్రామంలో ఉంటున్న గ్రామ ప్రజలకు ఎలక్షన్ అవగాహన & కల్యాణ లక్ష్మి & షాది ముబారక్ & రేషన్ కార్డ్స్& ఇందిరమ్మ ఇండ్లు & మరియు చీఖీదీూ స్కీం మరియు మాన్యువల్ ఇసుక ఙణం కాకుండా ఆన్లైన్ లో ఎలా ఇసుక కట్టాలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామాలల్లో పర్మిషన్ లేకుండా గ్రామంలో ఇసుక & మొరం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మన గౌరవ సిరికొండ తహసీల్దార్ రవీందర్ రావ్ & చిన్న వాల్గొట్ సర్పంచ్ దాడివే గణేష్ , చిన్న వాల్గొట్ ఉప సర్పంచ్ రొండ్ల గోవర్ధన్, మరియు వార్డు సభ్యులు ఎఙజ వారు చిన్న వాల్గొట్ గ్రామ పరిపాలన అధికారి కొత్వల నవీన్. గ్రామ సెక్రటరీ శరణ్య, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామ ప్రజలకు పలు సమస్యల గురించి అవగాహన సదస్సు కార్యక్రమం



**-సిరికొండ మండలం ఎమ్మార్వో రవీందర్ రావ్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త ) జనవరి 31** సిరికొండ మండలం కొండూరు గ్రామంలో ఎమ్మార్వో అధ్యక్షతన గ్రామపంచాయతీ వద్ద గ్రామంలో నివసించే గ్రామ ప్రజలకు ఎలక్షన్ అవగాహన మరియు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు ఇసుక గురించి కొండూరు గ్రామ ప్రజలకు పది సమస్యల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం ఎమ్మార్వో రవీందర్ రావ్ ,కొండూరు సర్పంచ్ నిర్మల భాస్కర్, గ్రామ పరిపాలన అధికారి పి. జాషువా, ఉప సర్పంచ్ గాయత్రి, ఎలక్షన్ బిఎల్ఓ గ్రామ పెద్దమనుషులు, వీడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తితో సమ సమాజానికైపోరాడుదాం




**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) జనవరి 31** వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తితో దేశంలో సమసమాజ స్థాపనకై పోరాడుదామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు బండారి ఐలయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. 2026 జనవరి 31 తేదీన సిరికొండ మండలంలోని గడుకోల్ గ్రామంలో ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు అధ్యక్షతన వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తిసభ ను నిర్వహించారు. ఈ సభలో బండారి ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 25న పురుడుపోసుకుందని ఆయన తెలిపారు. దేశంలో కమ్యూనిస్టుల కృషి వల్ల అనేక రంగాల్లో మార్పులు సంభవించాయని ఆయన అన్నారు. కమ్యూనిజం అంటే ఒక మనిషి మరొక మనిషినీ దోపిడీ చేయని , శ్రమ దోపిడీ లేని సమాజమని ఆయన తెలిపారు. భారత స్వతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టులు క్రియాశీల పాత్ర పోషించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో అర్హులైన పేదలకు మిగులు భూములు పంచాలని, దున్నేవానికి భూమి నినాదంతో ఒక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూములను ప్రజలకు స్వాధీనం చేయించారని ఆయన అన్నారు. భారతదేశం వ్యవసాయక దేశమని, దేశంలో భూ సమస్య పరిష్కారం అయితే ఉపాధి నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని కమ్యూనిస్టులు భావించి అనేక ఉద్యమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ప్రజల కోసం జీవించడం, త్యాగాలు చేయడం, ప్రాణాలు అర్పించడం కేవలం కమ్యూనిస్టు పార్టీలకే సాధ్యమవుతుందని ఆయన సగర్వంగా ప్రకటించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, నక్సల్ బరి, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం, మోడీ మూడు వ్యవసాయ వ్యతిరేక నల్ల చట్టాల రద్దుకై ఢిల్లీలో పోరాటం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్ల రద్దుకై పోరాటం ఎర్రజెండా పార్టీల ఆధ్వర్యంలో జరిగిందని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2004 సంవత్సరం విద్యుత్ ఆందోళన ఆందోళన వల్ల అనేక సంవత్సరాలు విద్యుత్ చార్జీల పెంపు ఆపబడిందని ఆయన అన్నారు. దేశంలో కమ్యూనిస్టులే లేకపోతే ఉద్యమాలు ఉండవని, మానవ సమాజాన్ని ఉన్నతీకరించడానికి కమ్యూనిస్టులు సహసంగా ముందుకు సాగుతారని జగమెరిగిన సత్యమని ఆయన అన్నారు.మచారెడ్డి నరసయ్య, దేవన్న, భారతి ,మణేమ్మ, గడ్కోల్ గ్రామ న్యూ డెమోక్రసీ నాయకులు నిమ్మల భూమేష్, సంజీవ్, గులామ్ హుస్సేన్, సాకలిగంగన్న, నర్సాగౌడ్, షారుక్, మాజీ ఎంపిటిసి సఫాయి గంగా రాం.తదితరులు పాల్గొన్నారు.

# శేరిపల్లి లో పౌరహక్కుల దినోత్సవం...



**నార్సింగి జనవరి 31 ( మన వార్త ప్రతినిధి)** కుల వివక్ష అమానుషం, చట్ట రీత్యా నేరమని స్థానిక తహశీల్దార్ గ్రేస్ బాయి అన్నారు. శనివారం గ్రేస్ బాయి ఆధ్వర్యంలో మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ మాసం నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరుపుతామని, ఇందులో ప్రజలకు రాజ్యాంగంలో వారికి కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. స్థానిక సర్పంచ్ సంతోష గొండస్వామి మాట్లాడుతూ కుల వివక్ష చట్ట రీత్యా నేరమని మనుష్యులందరూ సమానమని, కుల వివక్ష సరి కాదని, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కల్పించిందని అన్నారు. ఒకప్పుడు కుల వివక్ష విర్రవీగేదని, అంటరానితనం వల్ల బడుగు వర్గాల బ్రతుకులు దుర్భరమయ్యేవని, భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి వారికి కూడా వివక్ష తప్పలేదని అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని, ప్రజలు చైతన్యవంతం అయ్యారని, ఇది శుభ పరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంతోష గోండస్వామి యాదవ్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మేఘన, ఎ ఎస్సై మిస్బావుద్దిన్, జిపిఓ అన్నపూర్ణ, గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జండా ఎగరడం కాయం : ఆంక్ష రెడ్డి

**-6 వ వార్డ్ లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం...**

**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాడిపల్లి నవ్య శ్రీ కి మద్దతుగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం తథ్యమని అన్నారు. వార్డులో సిసి రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వార్డులో దవాఖాన లేకపోవడం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎన్నికల అనంతరం వార్డులో తప్పకుండా బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవ్య శ్రీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు,అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు,ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు ఉన్నారని, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, దాచారం సర్పంచ్ చెన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి,గాడిపల్లి శ్రీనివాస్,జాకీర్, రాజేశ్వర్ రెడీ, సత్తయ్య, వినయ్, జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ చేతుల మీదుగా చత్రపతి శివాజీ పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్లారెడ్డిపేట మండలం మన వార్తా ప్రతినిధి జనవరి :31**రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట కేంద్రంలో ఏర్పాటు చేయబోతున్న ఛత్రపతి శివాజీ విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ చేసిన . గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు సామాజిక కార్యకర్త చిదుగు గోవర్ధన్ గౌడ్, అనంతరం శివాజీ సేన యూత్ సభ్యులతో మాట్లాడుతూ చత్రపతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, యువత వారి బాటలో నడుచుకోవాలని, ప్రతి ఏటా జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి యువకులు పాల్గొనే విధంగా యువతలో మార్పు తీసుకువచ్చి చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని యువతకు పిలుపునిచ్చారు

## అసమానతల సమాజంలో గద్దర్ ది అసామాన్య పోరాటం



**ఎల్లారెడ్డిపేట మన వార్త ప్రతినిధి జనవరి:31**అసమానతల సమాజంలో గద్దర్ తన జననం నుంచి మరణం వరకు అసామాన్య పోరాటం సాగించారని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రామచంద్రం అన్నారు,ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్లో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా రొడ్డ రామచంద్రం మాట్లాడుతూ 1949లో నిరుపేద కుటుంబంలో జన్మించిన గద్దర్ పాలకులు, భూస్వాముల అణచివేత, దోపిడీని ధిక్కరించారని నూనూగు మీసాల వయసు నుంచే బీఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రలను అర్థమయ్యేరీతిలో ఒగ్గు కథలు, బుర్ర కథల రూపంలో వినిపించి మట్టి మనుషుల్లో చైతన్యం రగిలించారు. గోసి, గొంగళి, కాళ్లకు గజ్జెలు, చేతి కర్ర, ఎర్రజెండా కలగలిపిన ఆహార్యంతో గద్దర్ ఒక ట్రెండ్‌ను సృష్టించారన్నారు,'అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల గానమా' పాటలో ఒకవైపు ఆవేదన చెందుతూనే, మరోవైపు 'ఎట్టోళ్ల మట్టి చిప్పవు.. గాయిదోళ్ల గంధ్ర గొడ్డలివి' అంటూ తిరుగుబాటును నేర్పడం గద్దర్‌కే చెల్లిందన్నారు, ప్రభుత్వమిచ్చే 'నంది అవార్డు'ను తిరస్కరించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారన్నారున జీవితమంతా ప్రజా పోరాటాల్లో గడిపిన గద్దర్‌ను రాజ్యం 75 ఏండ్ల వయస్సు వరకు 32 పోలీసు కేసులతో వెంటాడింది. తుపాకీ గుండ్లను ఎదుర్కొన్న గద్దర్ 'నన్నూ గన్న తల్లూలారా, తెలుగూ తల్లి పల్లెల్లారా.. మీ పాటనై వస్తున్నానమ్మో మా అమ్మాల్లారా' అంటూ ప్రజల వెంట నడిచారు. నక్సల్, మావోయిస్టు ఉద్యమ పంథాలో నడిచిన గద్దర్ 70 ఏండ్లు నిండాక తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు,భారత రాజ్యాంగమే మనకు రక్ష.. ఓట్ల విప్లవానికి సిద్ధం కావాలంటూ తన జీవిత చరమాంకంలో పిలుపునివ్వడం అంటే బహుజనులను రాజ్యాధికారం వైపు పయనించమన్నట్టే. అదే ఆయన చివరి సందేశంగా భావించాలన్నారు, తన జీవిత కాలమంతా పోరుబాటలో నడిచిన గద్దర్ 2023, ఆగస్టు 6న అనారోగ్యంతో తుదిశ్వాసను విడిచారన్నారు, ప్రతిభావంతులకు గద్దర్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించడం జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వము నిర్ణయించడం పట్ల సి ఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గం ఇన్చార్జి ఎడ్ల రాజ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జంగ బుచ్చి రెడ్డి, బాబు, నెమలికొండ సత్తయ్య , రవి, నరేష్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని గద్దర్ కు నివాళులర్పించారు

## సమ్మక్క-సారలమ్మ జాతరలో 108 వైద్య సేవలు అద్భుతం




**- ప్రోగ్రాం మేనేజర్:భూమా నాగేందర్...**

**శంకరపట్నం:జనవరి31(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తుల కోసం నిర్వర్తించిన 108 అంబులెన్స్ వైద్య సేవలు అద్భుతమని ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ అన్నారు.శంకరపట్నం మండలంలోని కేశవపట్నం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విచ్చేసిన భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 108 అంబులెన్స్ ను ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ మరియు జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ ఆదేశాల మేరకు నాలుగు రోజులపాటు జరిగిన మహా జాతరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 24 గంటల పాటు 108 అంబులెన్స్ సిబ్బంది విధులు చాలా బాగా నిర్వహించారని భూమా నాగేందర్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సయ్యద్ ఇమ్రాన్ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ ఖాజా ఖలీల్ ఉల్లా పాల్గొన్నారు.

## విద్యార్థులు భయం వీడాలి ఒత్తిడికి గురి కావద్దు



**-ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం...**

**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 31 :**ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు (సైకియాట్రిస్ట్) డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల నేపథ్యంలో ఒత్తిడి ఆందోళనకు గురి కావద్దనీ, భయం వీడాలని ప్రతి రోజూ శారీరకంగా వ్యాయామం చేయడం, ధ్యానం చేయడంతోపాటు శుభ్రత పాటించడంతోపాటు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అన్నారు. మానసిక సమస్యల కారణాలు, లక్షణాలు మరియు నివారణ మార్గాలపై విస్తృతంగా వివరించారు.అలాగే మానసిక సమస్యలతో బాధపడేవారు ప్రభుత్వ హెల్ప్‌లైన్ వన్ డబల్ ఫోర్ వన్ సిక్స్ (14416) నంబర్‌కు కాల్ చేసి ఉచితంగా సలహాలు, సూచనలు పొందవచ్చని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్,ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ గజ్జెల గంగాధర్, కళాశాల ఇంచార్జ్ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, గౌతమి బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, ఎం.డి. తాజోద్దీన్, షాహినా సుల్తానా విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఓబులాపురం సమ్మక్క- సారలమ్మలను దర్శించుకున్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మనవార్త ప్రతినిధి జనవరి:31**ఇల్లంతకుంట మండలం ఓబులాపురం గ్రామంలో సమ్మక్క-సారమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్, అనంతరం గ్రామస్తులు చిదుగు గోవర్ధన్ గౌడ్, ను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసి తమ గ్రామానికి వచ్చి దర్శించుకున్నందుకు గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు

## ఉత్తమ ఎంఇవో అవార్డు గ్రహీత కు క్లాస్మెంట్ ల సన్మానం



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 31 :** ఎల్లారెడ్డి పేట మండల విద్యాదికారిగా భాద్యతలు నిర్వర్తిస్తూ ఉత్తమ ఎంఇవో అవార్డు ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న క్లాస్ మెంట్ గాలిపెల్లి కృష్ణ హారి ని శనివారం క్లాస్ మెంట్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు,1982 – 83 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ తోటి క్లాస్మెంటు కృష్ణ హారి ఉత్తమ ఎంఈఓ గా అవార్డు ను అందుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు,ఉద్యోగ రీత్యా సమర్థవంతంగా పనిచేస్తూ మరిన్ని అవార్డులు పొందాలని వారు కోరారు ఈ సన్మానం కార్యక్రమంలో క్లాస్ మెంట్లు ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి ఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి రావుల లింగారెడ్డి శ్రీగదా అశోక్ బచ్చు ఆంజనేయులు,గుప్తా, రాపల్లి దేవంతం ముదులాకర్ అమర్ నాథ్ చల్ల నరసింహారెడ్డి లు పాల్గొని కృష్ణహారి ని ఘనంగా సన్మానించి అభినందించారు

## పర్యావరణ పరిరక్షణలో జంతుజాల సంరక్షణ అత్యంత కీలకం



**-పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు...**

**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణులు, జంతు జాల సంరక్షణ అత్యంత కీలకమని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలోని మోడల్ స్కూల్, వివిధ పాఠశాలలు, కళాశాలల్లో జంతు సంరక్షణ, రెబీస్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిశీచిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్పిస్తే చక్కటి ఫలితాలు వస్తాయనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువులు, వన్యప్రాణులు, వీధి జంతువుల హక్కులు కాపాడే క్రమంలో వాటిపట్ల దయ, ప్రేమ భావం, మానవత్వం కలిగి ఉండాలని సూచించారు. అంతేగాకుండా వాటిని హింసించకపోవడంతో పాటు ఆరోగ్య పరిరక్షణ, స్వచ్ఛమైన నీరు, సరైన ఆహారం అందించడం పర్యావరణ పరిరక్షణలో భాగమని స్పష్టం చేశారు. మానవుల ఆలోచనల్లో మార్పు కోసం విద్యార్థి దశ ఎంతో కీలకమని, అలాగే అంతరించిపోతున్న వన్యప్రాణులు, జంతుజాల సంరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విద్యార్థుల్లో మానవత్వాన్ని పెంపొందించే దిశగా అవగాహన కల్పిస్తే చక్కటి సమాజ నిర్మాణం సాధ్యపడుతుందని, అందుకు భిన్నంగా విద్యార్థుల ఆలోచనలు చెడితే జీవితమంతా అంధకారమే అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ సరోత్తమ్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం...



**చేగుంట, జనవరి31, ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల పరిధిలోని కర్నాల్ పల్లి సాయిమందిరం పంచదశ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వస్తున్నారు. వైదిక కార్యక్రమ నిర్వహకులు గంగాధరభట్ల రవికాంతశర్మ ఆధ్వర్యంలో శనివారం 108 అష్టోత్తర శత కలశములచే, అంజనేయ స్వామికి అభిషేకం, పుష్పార్చన, శివపార్వతుల కళ్యాణం,చండీ హోమం పూర్ణాహుతి, తీర్థ ప్రసాదా వితరణ అన్నప్రసాదవితరణ నిర్వహించారు.మహిళ భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అంజనేయులు, పూజారి వీరేషం, ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్, యాదగిరి,బచ్చు రమేష్ గుప్తా, యెర్వబాల్రెడ్డి, కాడిగిద్ద యాదరెడ్డి, వంటరి రాంరెడ్డి, ఇమ్మడి లక్ష్మన్, వంటరి కొండల్రెడ్డి, కెఆర్ మధుసుధన్రెడ్డి, వంటరి శ్రీనివాస్ రెడ్డి,అంజిరెడ్డి, కిష్టారెడ్డి, ప్రభాకర్రెడ్డి, బుచ్చిరెడ్డి, గోపాల్రెడ్డి తో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.

## చత్రపతి విగ్రహా నిర్మాణానికి 51000 విరాళం అందజేసిన నంది కిషన్

**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 31 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి మండల మున్నూరు కాపు సంఘం మండల మాజీ అద్యక్షులు నంది కిషన్ 51,000 రూపాయల నగదు ను విరాళంగా అందించారు,అదే విదంగా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి. 15 వేల 116 రూపాయలు విరాళంగా యూత్ సభ్యులకు అందజేశారు.అదే విదంగా బిజెపి జిల్లా నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి. 20, వేల రూపాయలు విరాళంగా యూత్ సభ్యులకు అందజేయగా యూత్ సభ్యులు వారికి



కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ ఒకరోజు జైలు శిక్ష



**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 06 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 04 గురికి 31,500/- రూపాయల జరిమానా, మరో ఇద్దరికి ఒకరోజు జైలు శిక్ష విధించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (06) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 30,000 ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూలి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్...**

**మంచిర్యాల, జనవరి 31 (మన వార్త ప్రతినిధి):**ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష, దాసరి శ్యామల, జెడిఎం రామచందర్, ఎపిఎం వెంకటేష్, సిసి లు మోహన్, కృపవర్ణ, రాజమణి, విఓఏ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇండీస్ మిల్లెట్స్ సిరి ధాన్యాల హోటల్ ప్రారంభం



**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో భద్ర డైనిక్ సెంటర్ ఆపోజిట్ లో నూతనగా ఏర్పాటు చేసిన ఇండీస్ మిల్లెట్స్ సిరి ధాన్యాల హోటల్ లో స్వచ్ఛమైన దేశియ ఆవుపాలతో తాటి బెల్లం చాయి కాఫీ మరియు డీ టాక్సిన్ జ్యూస్ ఏబిసి ఉసిరి కలిపిన బూడిద గుమ్మడికాయ జ్యూస్ తాటి బెల్లంతో డ్రై ఫ్రూట్ రాగి జావా సిరిధాన్యాల లో తయారుచేసిన మిల్లెట్ ఇడ్లీ వడ దోష పూరి చపాతి ఉప్మా మిల్స్ కాంబో వంటి కొర్రలు సామాలు అందు కొర్రలు ఉదాలు అరికలు రాగులు సజ్జలు జొన్నలు మన దగ్గర అందుబాటులో ఉండను ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యం ,శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యంగా ఉండడానికి నాణ్యత మైన ఫుడ్ ని అందించాలని లక్ష్యంతో ముందుకు తీసుకొచ్చాము ఎలాంటి కెమికల్ లేకుండానే పాతకాలంలో తినే రాగి జొన్న రొట్టెలు తినేవారు ఇప్పుడు అలాంటి భరణి ముందుకు తీసుకొచ్చాం ఇప్పుడు ఉన్న కాలంలో మనం తినే ఆహారం ఏదైనా సరే సైడ్ ఎఫెక్ట్ రావడం చాలా ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి మనం నాణ్యత మైన ఫుడ్ అందించాలని ఉద్దేశంతో తీసుకురావడం జరిగిందని తెలిపారు ఇది మన గజ్వేల్ పట్టణ ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు


## పుస్తక పఠనంతో జ్ఞానం పెరుగుతుంది



**– ఎంఇఓ మానయ్య...**

**జహీరాబాద్, జనవరి 31 (మన వార్త):** పిల్లల చదువులు సంతోషంగా, సృజనాత్మకంగా కొనసాగాలని, బట్టీ చదువులకంటే పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని జహీరాబాద్ మండల విద్యాధికారి మానయ్య అన్నారు. మనలైబ్రరి ప్రచురించిన జహీరాబాద్ పిల్లల కథలు–4 పుస్తకావిష్కరణ సభలో మానయ్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అనేక రూపాల్లో కృషి చేస్తున్న మనలైబ్రరి జహీరాబాద్ నిర్వాహకులను అభినందించారు. తెలుగు రాష్ట్రాలలో గ్రంధాలయోద్యమం నిర్వహిస్తున్న మరో గ్రంధాలయ ఉద్యమం నిర్వాహకులు మంచికంటి వెంకటేశ్వరరెడ్డి గ్రంధాలయ ఉద్యమ అవసరాన్ని, వరంగల్ లో గ్రంధాలయోద్యమం నిర్వహిస్తున్న రవికుమార్, శోభ, క్రాంతి లు ఈ సభలో పాల్గొని పిల్లలకు పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరించారు. మనలైబ్రరి జహీరాబాద్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎ విజయలక్ష్మి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా స్కూల్ విద్యార్థులలో సహజ నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారి క్రియాశీలత పెంపొందేందుకు, పుస్తక పఠనం, నైపుణ్యాలు పెంపొందించే వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలకు పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కల్గుతుందనీ, ఊహాశక్తి, మేధస్సు పెంపొందుతాయన్నారు. సభలో రామచంద్రయ్య, వలి, యూసుఫ్, శ్రీనివాస్, డాక్టర్ కె శివబాబు, బి రాంచందర్, నర్సింలు, అశోక్ సిరిసి, చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2025 పోటీలు..



**ఇల్లందకుంట,జనవరి 31( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండల స్థాయి రెండో ఎడిషన్ సీఎం కప్ 2025 పోటీలు ఫిబ్రవరి 2వ తేది సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసేడు లోని క్రీడా ప్రాంగణంలో నిర్వహించబడునని సీఎం కప్ చైర్మన్ రాజేశ్వరరావు, ఇల్లందకుంట ఎంపీడీవో తెలిపారు. ఈ క్రీడా పోటీలను దిగ్విజయం చేయాలని కోరారు.


## వెల్జిపురంలో లో వోల్టేజ్‌పై స్పందించిన సెస్ అధికారులు...



**–వార్డుల్లో విద్యుత్ సమస్యకు పరిష్కారం....**

**ఇల్లంతకుంట,జనవరి 31 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం వెల్జిపురం గ్రామంలోని నాలుగు వార్డుల్లో లో వోల్టేజ్ కారణంగా ఏర్పడిన విద్యుత్ సమస్యను సత్వరంగా పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ చొరవ చూపారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన,సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి సహకారంతో సెస్ అధికారుల పర్యవేక్షణలో సింగిల్ ఫేజ్ బూస్టర్‌ను అమర్చించారు.ఈ సింగిల్ ఫేజ్ బూస్టర్ ఏర్పాటు పనులను శనివారం రోజున 9వ వార్డు సభ్యుడు చిలువేరు సంతోష్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.దీంతో పలువురు వినియోగదారులు ఎదుర్కొంటున్న తక్కువ వోల్టేజ్ ఇబ్బందులు తగ్గుముఖం పట్టిన సందర్భంగా నాలుగు వార్డుల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సెస్ ఏఈ,లైన్ ఇన్స్పెక్టర్ రాజేశం సేవలను సర్పంచ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పదవ వార్డు సభ్యుడు బొల్లారం ప్రసన్నకుమార్,సెస్ ప్రతినిధి జుర్ర రాజయ్య,సెస్ అసిస్టెంట్ హెల్పర్ నరేష్,జీపీ హెల్పర్ దూడం కిషోర్,ఎనుగుల ఎల్లయ్య,కేశిరెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం



**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, శనివారం అభిషేకం, హోమం కుంకుమార్చనలు పారాయణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో మహిళలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు లింగంగారి రాజా గౌడ్.గౌడ సంఘం కమిటీ చైర్మన్ పంజాల గణేష్ గౌడ్,రాజశేఖర్ శర్మ పంతులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి ఏటా జాతర మహోత్సవాలు, వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్ మొనగారి రాజు, ఫేమ్ కుమార్,గాజుల చంద్రమౌళి,పంజలా రాజు గౌడ్,కృసారం కోండల్ రేడ్డి, నర్సింగ్ రావు , గౌడ కమిటీ సంఘం పంజాల రాజమల్ల గౌడ్, జంగం బలరాం గౌడ్, సంగీతం అశోక్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, పంజాల నరేష్ గౌడ్, గుర్రం దేవేందర్ గౌడ్, సంగుపల్లి తిరుపతి గౌడ్, సంగుపల్లి నర్సింలు గౌడ్, నక్క రేగొండ గౌడ్, బాలయ్య గారి స్వామి గౌడ్, అంకురి గణేష్ గౌడ్, తాలా నాగరాజు గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, బబ్బురి స్వామి గౌడ్, బొజ్జ నర్సాగౌడ్ చాణిగంటి సత్యనారాయణ గౌడ్ లింగం గారి రాజు గౌడ్ లింగం గారి యాద గౌడ్ బెల్దే రామ గౌడ్ పంజాల మహేష్ గౌడ్ జంగం బాలష్ గౌడ్ చంద్ర గౌడ్ లక్ష్మీ నరసయ్య గౌడ్ తుక్క రాములు గౌడ్ పంజాల అశోక్ గౌడ్ తుర్ర చిన్న రాజా గౌడ్ పుర్ర నరసింహులు గౌడ్ లింగం గారి వినయ్ గౌడ్, కొత్తపల్లి నరసింహులు గౌడ్ కొత్తపల్లి ప్రసాద్ గౌడ్ గచ్చు బాయ్ వెంకట్ గౌడ్ పాల రమేష్ గౌడ్, రాయప్రోలు మల్లికార్జున్ గౌడ్ గౌడ సంఘం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తల్లి దండ్రుల పేరు మీద మస్జిద్ కు గేట్ వితరణ...



**ఇల్లంతకుంట,జనవరి 31 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామములో ఉన్న జామ మస్జిద్ కు గేట్ లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు అని ఆలోచించి గ్రామానికి చెందిన మహమ్మద్ హైమద్ హుస్సేన్ వారి సోదరులు అందరూ కలసి వారి తండ్రి కీ.శ.రాజమహమ్మద్.మరియు కి. శ్రీ.అంకూస్ బీ వారి పేరు మీద మస్జిద్ కు గేట్ పెట్టివ్వడం కోసం శనివారం గేట్ కు సరిపడ సామాను తీసుకురావడం జరిగింది... మస్జిద్ ఇమామ్ ముంషాద్ అలీ మాట్లాడుతూ ఇలాంటి మంచి పనులు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి పనుల్లో ఇతరులు కూడా మస్జిద్ కు సంబంధించి దానిపై చూడాలని అలాగే ఈ గేట్ ఇచ్చిన వారి కూడా బాగుండాలని కోరారు.ఈకార్యక్రమంలో ఇమామ్ ముంషాద్.మొహ్మద్ హైమద్ హుస్సేన్.ఆఫ్రిధ్.అబ్దుల్ ఖుర్షీద్.తో పాటు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు పోషకాహారం



**మనవార్త ముస్తాబాద్ జనవరి 31** ఈరోజు మొర్రాయిపల్లె ఉప సర్పంచ్ ఉపసర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు పల్లె ఆనంద్ తన జన్మదినం సందర్భంగా పాఠశాల లో పోషకాహారం ఎగ్ బిర్యానీ వండించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పల్లె అఖిల్, అరవింద్, రాజేష్, శ్రీనాథ్, ప్రభాస్,మారుతి పాల్గొన్నారు

## డాక్టర్లు దైవంతో సమానం– చీపునుంతలసర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ



**కల్వకుర్తి.జనవరి 31 మన వార్త ప్రతినిధి**తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ డాక్టర్స్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ శృతిక, డాక్టర్ రిషి చీపునుంతల, తుమ్మలకుంట తాండ రెండు గ్రామాల యొక్క సుమారు 280 మంది గ్రామ ప్రజలకు బీపీ, షుగర్, కంటికి సంబందించిన పరీక్షలు, జ్వరం, వొళ్ళు నొప్పులు, కాళ్ళ నొప్పులు మొదలగు ఇతర సమస్యలకు పరీక్షలు నిర్వహించి చూడడం జరిగింది.డాక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి, ప్రతీ రోజు ఉదయం వ్యాయామం చేసన్తా, సరైనఆహారంతీసుకోనిఆరోగ్యజాగ్రత్తలుపాటించాలనిప్రజలకుతెలియజేశారు.అదేవిధంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూడాక్టర్స్ దైవంతో సమానం అనే సామెత గుర్తుకొస్తుంది. ఇలాంటి మంచి కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు చేయడం చాలా సంతోషకారం, డాక్టర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి రాజు, మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మిద్దా చెన్నకేశవులు, వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, ఎం.రాజు, గుమ్మడి శారదా, ఆల్వాల్ రెడ్డి, అంజమ్మ, రాజు, సెక్రటరీ యాదగిరి, జిపిఓ భాగ్యలక్ష్మి , టెక్నీషియన్.టీ. సందీప్, నాయకులు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ గ్రామానికి సందర్శించిన విద్యుత్ అధికారులు



**పెబ్బేరు.జనవరి 31 ( మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండలంరంగాపూర్ గ్రామంలో శనివారం రోజు ప్రజా బాట కార్యక్రమం లో భాగంగా వనపర్తి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సమస్యలను స్వయంగా పరిశీలించారని గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి తెలిపారు, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామంలో గత కొన్ని రోజుల నుండి విద్యుత్ సమస్యలు నెలకొందని వీధిలైట్లు.ట్రాన్స్ఫార్మర్ల యొక్క అస్తవ్యస్తంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాల వివిధ సమస్యలను త్వరగా పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగిందని,ఆమెతెలిపారు ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్..ాజు ఎ.తిరుపతయ్య, ఇజూా.శ్రీనివాస్ ాణజు శివ శంకర్ రెడ్డిాజు కిరణ్ కుమార్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ వాల్యనాయక్ లైన్ మెన్స్– రామ్ చందర్, పరుశురాం.శివశంకర్,గ్రామానికి చెందిన ఉపసర్పంచ్. నందీశ్వర్.వార్డుసభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు.తదితరులు పాల్గొన్నారు

## మధిర మున్సిపాలిటీలో నామినేషన్, పరిశీలన ప్రక్రియ పూర్తి..



**మధిర జనవరి 31( మన వార్త)**మధిర మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను వివిధ పార్టీల నుంచి 178 నామినేషన్ దాఖలు కాక మొత్తం ఆమోదించబడ్డాయి..ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 వరకు విత్ డ్రా చేసుకునే వీలుంటుంది అని అభ్యర్థులు మాత్రమే నామినేషన్ విత్ డ్రా కు అవకాశం ఉంది అని అన్నారు ఒకే అభ్యర్థి రెండు మూడు వార్డుల్లో నామినేషన్ వేసుకున్న సందర్భంలో ఒక్క నామినేషన్ మాత్రమే ఉంచి మిగిలిన వాటిని విత్ డ్రా చేసుకొనవలెను లేని పక్షంలో పూర్తిగా నామినేషన్ చెల్లదు ఉన్నారు మధిర మున్సిపాలిటీలో ఫిబ్రవరి 11వ తేదీన జరిగే ఎన్నికలకు సంబంధించి 17 ప్రాంతాల్లో 22 వార్డుల్లో 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని 14 కేంద్రాలను సమస్యాత్మకత కేంద్రాలుగా గుర్తించాం అక్కడ పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు మున్సిపాలిటీ మొత్తంలోఐదు డివిజన్లో తొమ్మిది రూట్లు గా ఏర్పాటు చేస్తామని అన్నారు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుంది అన్ని మున్సిపాలిటీలోని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వివినియోగించుకోవాలి అన్నారు ఎన్నికల కోడ్ ఉన్నందున 49 వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ ఉంటే సీజ్ చేయబడుతుంది.సహకరించిన పోలీస్ ప్రెస్ మరియు ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు మీడియా సమావేశంలో తెలియజేసిన మధిర తాహాసిల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్..

## భూ నిర్వాసితుల గుండె గోడు కాంగ్రెస్‌తోనే పరిష్కారం



**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** ప్రాజెక్టుల పేరుతో భూములు కోల్పోయి ఏళ్ల తరబడి న్యాయం కోసం ఎదురు చూస్తున్న భూ నిర్వాసితుల ఆవేదనను కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోతు రమేష్ గర్జనాత్మకంగా ప్రశ్నించారు. 8వ వార్డులో జరిగిన భూ నిర్వాసితుల సమావేశంలో ఆయన మాట్లాడుతూడ ఇది రాజకీయ లబ్ధి కోసం చేసే పోరాటం కాదని, ఇది పేదల బతుకుల కోసం సాగే ఉద్యమమని స్పష్టం చేశారు. భూములు పోయాయి, జీవనాధారం కూలిపోయింది. కానీ న్యాయం మాత్రం ఇంకా దక్కలేదు. ఇది ఒక రాజకీయ అంశం కాదు, ఇది మనుషుల జీవితాల ప్రశ్న అంటూ భావోద్వేగంతో మాట్లాడారు. 8వ వార్డులో ఒక్క భూ నిర్వాసితుడికి రావాల్సిన పరిహారం కూడా మిగిలిపోతే, అది నా వ్యక్తిగత ఓటమిగానే భావిస్తాను. న్యాయం జరిగే వరకు నేను వెనక్కి తగ్గను. అవసరమైతే రోడ్డెక్కుతాను, పోరాడతాను అని స్పష్టం చేశారు. పదేళ్లుగా భూ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోని గత పాలకులపై రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూములు తీసుకున్నారు, హామీలు ఇచ్చారు, కానీ నిర్వాసితుల కన్నీళ్లను మాత్రం మరిచిపోయారు. ఈ అన్యాయం నా కళ్ల ముందే జరిగింది. అందుకే నేను మౌనంగా ఉండలేను అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు తూంకుంట ఆంక్ష రెడ్డి చొరవతో భూ నిర్వాసితులకు రావాల్సిన అన్ని రకాల పరిహార ప్యాకేజీలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని గుగులోతు రమేష్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీగా భూ నిర్వాసితుల పోరాటానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రజల కన్నీళ్లు చూసి స్పందించే నాయకుడు రేవంత్ రెడ్డి. ఆయన ఉన్నప్పుడు భూ నిర్వాసితులకు రావాల్సిన ఒక్క రూపాయి కూడా ఆగదు. గజ్వేల్ అభివృద్ధికి అడిగినన్ని నిధులు ఇస్తానని చెప్పే సీఎం మనకు ఉన్నారు. అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, తక్కువ ధర గ్యాస్, ఉచిత విద్యుత్ వంటి ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. 8వ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా తన ప్రాణం పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం. భూ నిర్వాసితులకు న్యాయం జరిగే రోజు అదే నా నిజమైన విజయం అని గుగులోతు రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా షాహీన్ బేగం వైఫ్ ఆఫ్ కరోనా ఖాదర్ నామినేషన్ దాఖలు



**కల్వకుర్తి జనవరి 31 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ పాత నగర పంచాయతీ వెనుక 18 వ వార్డుకాలనీ సమస్యలు తెలిసినవ్యక్తిగా18 వార్డులో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై వార్డ్ కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని పదవి కోసం కాదని, ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం ఎంతో నమ్మకంతో 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా అవకాశం ఇచ్చారని 18వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేయడంజరిగిందనిఅన్నారు.బిఆర్ఎస్ పార్టీ నిరుపేదల రక్షణ నిలిచే పార్టీ అని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను టిఆర్ఎస్ పార్టీ చేపట్టిందని దానికి నిదర్శనమే కల్వకుర్తిలో విశాలమైన రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీను తోనే అభివృద్ధి జరుగుతుందని తనను ఆదరిస్తే18వ వార్డును మరింత అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని తెలిపారు. 18 వ వార్డులో ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని,ప్రజలకష్టసుఖాలలోపాలుపంచుకుంటాననిపేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ తరపున తనకు బీఫామ్ రావడానికి ప్రధాన కారకులైన హెడ్మా సత్యం గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది18వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా 18వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి షహీన్ బేగం వైఫ్ ఆఫ్ కరోనా ఖాదర్ ప్రజలను కోరారు.

## వాలీబాల్ కిట్టును అందించిన NSUI జిల్లా అధ్యక్షులు-మామిడిశెట్టి



**వెంకటాపూర్ రామప్ప జనవరి31 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి.ఆతీ,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు,,వెంకటాపూర్(రామప్ప)మండల కేంద్రంలో వెనకవాడ యువతకు ""తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య సహకారంతో""యువతను క్రీడల్లో ఉత్సాహపరుస్తూ ముందంజలో ఉండేవిధంగా కృషిచేస్తూ వాలీబాల్ కుట్టును అందించిన NSUI జిల్లా అధ్యక్షులు-మామిడిశెట్టి.కోటి ఈ సందర్భంగా మాట్లాడుతూ,,క్రీడలు అనేవి మనిషి ఎంతో ఉత్సాహంతో,ఉల్లాసపరుస్తూ ఎప్పుడూ ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తాయి.అలాగే,క్రీడలలో కూడా ముందుకు సాగుతూ,యువత చెడుదారిలో పోకుండా,చదువులో కూడా విజయాలను కనబరుస్తూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా,, గ్రామ వార్డుమెంబర్-నల్ల.కోటి,యువజన నాయకులు-మేకల.రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-చీకుర్తి.రమేష్,ల్యాగల.కృష,నాయకులు-నార్లగిరి.రాకేష్,MD.దస్తగిరి,సంజయ్,లక్ష్మణ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ కాలనీ అభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే రెండు కోట్ల రూపాయలు శాంక్షన్



**కల్వకుర్తి జనవరి 31 మన వార్త ప్రతినిధి** మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానేకాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంతు యాదవ్ కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కటారి పద్మ తిరుపతయ్య యాదవ్ పోటీ చేయడం జరుగుతుంది. కాబట్టి అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని సుభాష్ నగర్ కాలనీలో8 వ వార్డులో ప్రధాన సమస్యలు ఉన్నాయని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ. మొదలగు సమస్యలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉన్నారని సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డు అభివృద్ధి పనుల కోసం రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని త్వరలోనే అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని ఈసారి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని సుభాష్ నగర్ అభివృద్ధి కి బాటలు వేయాలని అన్ని కాలనీల కన్నా సుభాష్ నగర్ కాలనీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకెళ్తామని సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డు ప్రజల ఆశీర్వాదాలు కావాలని అత్యధిక మెజార్టీతో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## 16వ వార్డును ఆదర్శ కాలనీగా అన్ని విధాల అభివృద్ధి చేస్తా పసుల లలిత వెంకట్ రెడ్డి




**కల్వకుర్తి జనవరి 31 మన వార్తా ప్రతినిధి**నాయకునిగా కాదు మీ సేవకునిగా పని చేస్తా 16వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి. కల్వకుర్తి మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని16వ వార్డు అభ్యర్థిగా పసుల లలిత వెంకట్ రెడ్డిబరిలోఉన్నారు.మానవత్వంతో వార్డు ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తూ వార్డు ప్రజల సమస్యలను తీర్చుతూ ఎల్లవేళలా 16వవార్డులోప్రజలకుఅందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా పాటుపడతానని మీ బిడ్డగా ఆదరించి గెలిపించి ఆశీర్వదించండి 16 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి ప్రజలను కోరుతున్నారు. 16వవార్డుప్రజలుఆశీర్వదించి తన కి అవకాశం ఇస్తే నిస్వార్థంగా సేవ చేస్తూవార్డుప్రజలకు24గంటలుఅందుబాటులోఉంటాననితెలిపారు.స్వార్థంకోసంరాజకీయాల్లోకి రావడంలేదని నిస్వార్థంగా నిష్పక్షపాతంగాప్రజాసేవచేయాలనేసంకల్పంతో ఎన్నికల బరిలో ఉంటున్నట్టు తెలిపారు.

## సీఎం కప్పు క్రీడల్లో సత్తా చాటిన హృతిక ప్రియదర్శిని నియోజకవర్గ స్థాయికి ఎంపిక

**ముస్తాబాద్ మన వార్త ప్రతినిధి:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పు 2026 (సీజన్ 2) లో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో బందనకల్ క్లస్టర్‌కు చెందిన హృతిక





ప్రియదర్శిని అద్భుత ప్రతిభ కనబరిచింది. గత రెండు రోజులుగా జరిగిన ఈ పోటీల్లో ఆమె తన క్రీడా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకుంది. రెండు విభాగాల్లో విజయం హృతిక ప్రియదర్శిని కేవలం ఒక్క విభాగంలోనే కాకుండా, ఏకంగా రెండు క్రీడాంశాల్లో తన సత్తా చాటి నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించింది: షార్ట్ పుట్ (Shot Put)కబడ్డీ (ఉమెన్స్ విభాగం)ప్రధానోపాధ్యాయుల అభినందనలు హృతిక సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "హృతిక క్రమశిక్షణతో కూడిన కృషి ఆమెను ఈ స్థాయికి చేర్చింది. క్రీడల్లో రాణించడం వల్ల శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుంది. నియోజకవర్గ స్థాయిలో కూడా ఆమె రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షిస్తూ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు హృతికకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీధి బాలలను బడిలో చేర్పించిన ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ



**చేగుంట జనవరి 31 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలో వీధిలో తిరుగుతూ ప్లాస్టిక్ బాటిల్, పేపర్లు సేకరించే వీధి పిల్లలను చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ వీధి బాలల దినోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇద్దరు పిల్లలను తానే స్వయంగా దత్తత తీసుకోవడంతో పాటు వారికి వాసుదేవ చారి పూజారిచే పాఠశాలలో ఎంఈఓ నీరజ, ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు రాములు సమక్షంలో అక్షరాభ్యాసం చేయించి వారిని పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా చేగుంట మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈరోజు వీధి బాలల దినోత్సవం సందర్భంగా చేగుంటలో ప్రతిరోజు వీధిలో తిరుగుతూ న్యూస్ పేపర్లు ప్లాస్టిక్ బాటిల్లు వినుప సామాన్లు ఏరుకుని ఇద్దరు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులు అయిన నరసమ్మ,రాజమ్మ మారుడు ల తో మాట్లాడి వారికి ఎలాంటి నష్టం జరగకుండా ఇద్దరు పిల్లలను చదివిస్తానని వారి ద్వారా మీరు నష్టపోకుండా మీకు ఆర్థిక సాయం అందిస్తానని తెలిపి ఇద్దరు పిల్లలను బడిలో చేర్పించినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక నెల రోజులకు సరిపడే నిత్యవసరుకులను వారికి అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈరోజు నాకు చాలా ఆనందంగా ఉందని ఇద్దరు పిల్లలను చదివించడంలో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరికీ ప్రక్కనే ఉన్న అంగన్వాడి చిన్నారులకు మహమ్మద్ రఫీ బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి వాసుదేవ చారి,మండల విద్యాధికారి నీరజ,ప్రధానోపాధ్యాయులు యాదగిరి,ఉపాధ్యాయ రాములు మాజీ సొసైటీ చైర్మన్ రఘు రాములు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు,వార్డు సభ్యులు సాయిబాబా,సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన పార్టీలు బీసీలకు టికెట్లు ఇవ్వాల్సిందే..



**-దొగ్గలి శ్రీధర్ డిమాండ్...**

**కరీంనగర్, జనవరి 31( మన వార్త ప్రతినిధి):**ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 56 శాతం టికెట్లు కేటాయించాలని అన్ని ప్రధాన పార్టీలు కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు.బీసీలకు రాజకీయ అవకాశాలు పెంచడానికి పార్టీలపరంగా అన్ని విధాలుగా పార్టీలో బీసీల రాజకీయంగా న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను కోరడం జరిగిందని అన్నారు. చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించకపోతే పార్టీ పరంగా బీసీల జనాభా చచ్చిపోయారని అన్నారు.. పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 56 శాతం బి ఫాములు బీసీలకు ఇవ్వాలని అన్ని ప్రధాన పార్టీలకు విన్నవించారు.. అంతేకాక నామినేషన్లు వేసిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 66 డివిజన్లో స్వతంత్రంగా పోటీ చేసే అభ్యర్థులంతా తమ సత్తా చూపించుకోలే తప్ప విరమించుకోవద్దని జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు డివిజన్లో మార్పు రావాలంటే కొత్తవారు రాజకీయాలకు రావాలి. అందుకే నామినేషన్లు వేసిన ప్రతి ఒక్కరు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించడానికి అలాగే ప్రత్యక్ష రాజకీయాల లలో రావడానికి నాందిగా ఉండాలని దీని కొరకు డివిజన్ వాసుల సేవ కొరకు కచ్చితంగా పోటీ ఉండాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాను ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ సత్తా చాటుకోవాలని అభ్యర్థులను కోరారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి జనవరి 31 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికిచెందినవంగూరుబొందమ్మఅనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచి సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం5000 రూపాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు, మరియు గ్రామ సర్పంచ్ సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ నాయకులు బండి లక్ష్మయ్య,నాగయ్య,నాగేంద్రం,రాజేందర్, సత్యనారాయణ జానీ, మెంటబీరప్ప, గోరటి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సోదరులకు అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలి..

**జమ్మికుంట/ హుజూరాబాద్,జనవరి31( మన వార్త ప్రతినిధి):**వ్యక్తిగత ఇమేజ్ కోసం,అత్యుత్సాహంతో తప్పు చేయడం ఆపై క్షమాపణ కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటు అయ్యిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక అబద్ధపు ప్రచారాన్ని విడుదల చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను ఇబ్బందిపెడుతున్నారని కట్టు కథలు అల్లుతున్నాడని ముఖ్యమంత్రి,మంత్రులపై,కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.కోర్టు ఆదేశాలు అమలులో ఉండగా కావాలని కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇచ్చి ర్యాలీగా బయలుదేరాడనీ,కౌశిక్ రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తే చట్టం తన పని తను చేసుకుంటుందని,దీంట్లో ఎవరికి మద్దతు పలకలేదని,అంతగా దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే పక్కనే ఉన్న సారలమ్మ దర్శనం చేసుకోవాలి,లేదంటే సమ్మక్క సారలమ్మ వచ్చిన తేదీ నిన్న శుక్రవారం దర్శనం చేసుకోవాలి కానీ కోట్లాది మంది కొలిచే జాతరలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ఏంటని,జాతరలో కూడా తన రాజకీయ దురుద్దేశాన్ని చూపెట్టాడని మండిపడ్డారు.ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ వ్యవస్థను బట్టుకొని కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు ప్రణవ్.కరీంనగర్ కమీషనర్,ఏసిపి గా ఉన్న అధికారిని పట్టుకొని మత విదేశాలు రెచ్చగొట్టేలాగా వ్యాఖ్యలు చేయడం,విధులకు భంగం కలిగించడం సిగ్గుచేటని,ఉద్దేశ్య పూర్వకంగా వ్యాఖ్యలు చేసి తప్పించుకుంటున్నాడని ఇలాంటివి కౌశిక్ రెడ్డికి కొత్తవి కావని గతంలో గవర్నర్,మహిళల పట్ల,అధికారుల పట్ల,కులం పేరుతో,మతం పేరుతో దూషించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల తీరు చూస్తే ఒక్కటైన ప్రజా ఉద్యమం కోసం ప్రజల అవసరాల కోసం కొట్లాడలేదని ఎంతసేపు తన స్వంత లాభం కోసం చూసుకుంటున్నాడని మండిపడ్డారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని,పట్టణాల అభివృద్ధి కొరుకు 30కోట్లు (జమ్మికుంట15,హుజురాబాద్15) మంజూరు చేశామని,దాంతో పాటు పదేళ్లుగా జరగని పనులను ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నామని, ఈ నెల 11 జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని తద్వారా మున్సిపాలిటీలకు మరింత అభివృద్ధికి దోహదం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.అలాగే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేదలకు అందజేసే సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసి లు అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ జనవరి 31 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోలి మమత సంతోష్ శనివారం వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన గోలి మమత సంతోష్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు, సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న గోలి మమత సంతోష్ కు ఓటు వేయాలని వార్డ్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతారని, బిఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందిందని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు, అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు. గజ్వేల్ రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. 2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నామని భారీ మెజారిటీతో గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సెల్ ఫోన్లు అప్పగింత..



**ఇల్లందకుంట,జనవరి 31( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం లో పోగొట్టు సెల్ ఫోన్లను పట్టుకొని ముగ్గురు భాధితులకు పోలీసులు అందజేశారు.మారపల్లి ఉపేందర్, ఇల్లందకుంట, వేముల శంకరయ్య, లక్ష్మాజిపల్లి,బక్కతట్ల అశోక్, సీతంపేట వ్యక్తులు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు.సీ ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఇల్లందకుంట పోలీసులు భాధితులకు అందజేశారు.బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 16వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నాయిని సత్య లక్ష్మి ముమ్మర ప్రచారం



**గజ్వేల్, జనవరి 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి నాయిని సత్య లక్ష్మి యాదగిరి శనివారం విస్తృతంగా పర్యటించి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుస్తూ తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి నాయిని సత్య లక్ష్మి యాదగిరి మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సారథ్యంలో, వారి సూచనలతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో గజ్వేల్ ఉప సర్పంచ్ గా మరియు ఎంపీపీగా ప్రజలకు అనేక సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో రెండు సార్లు ఇదే మున్సిపాలిటీ కౌన్సిలర్ గా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానని తెలిపారు. ఈసారి వార్డు ప్రజలు సానుకూలంగా స్పందించి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో ఉన్న ప్రజా సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుపేదలకు ఉచిత విద్యుత్, ఇంటింటికి సన్న బియ్యం వంటి పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని, ఈ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాజిద్, నేత నాగరాజు, సమీర్, మహమ్మద్ జలాలుద్దీన్, జుబేర్, నాయిని తిరుపతి, అల్వాల మహేందర్, సిద్దాల సామి, ప్రశాంత్ గౌడ్, శేఖర్ నాయిని, అల్వాల ప్రియాంక, అల్వాల అనూష, కొండ ప్రవీణ్, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పులి ఉంది అంటూ వాట్సప్ గ్రూపుల్లో వైరల్....



**చిన్న శంకరంపేట జనవరి 31 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని ఎస్ కొండాపూర్ అటవీ ప్రాంతంలో రోడ్డు నుంచి టీ మాందాపూర్ వైపు శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంటకు పులి వెళ్లిందని, పులిని చూసామని వాయిస్ రికార్డ్ తో సమీప గ్రామాలలోని గ్రూపుల్లో వైరల్ అయింది, దీంతో అటవీశాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్ స్పందించి మన ప్రాంతంలో పులుల కదలికలు లేవని వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ అవుతున్న ఫోటో నిర్మల్ జిల్లాలో గత నాలుగు నెలల క్రితం తీసిన ఫోటోగా గుర్తించినట్లుగా ఆయన చెప్పారు టీ మాందాపూర్ సమీపంలోని గజగట్లపల్లి గ్రామం అటవీ ప్రాంతంలో చిరుత అడుగులను సర్వేలో గుర్తించినట్లు పులులు సంచరిస్తున్నట్టు వస్తున్న వార్తలు నమ్మకూడదని ఆయన తెలిపారు.

## మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...

**చిన్న శంకరంపేట జనవరి 31 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఆరవ తరగతిలో చేరుటకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని మండలంలో ఐదవ తరగతి పూర్తి కాబోతున్న విద్యార్థులు ఆరవ తరగతిలో చేరుటకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వాణికుమారి తెలిపారు. ఈనెల 28వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు దరఖాస్తులు పూర్తి చేసుకోవాలని ఏప్రిల్ 19వ తేదీన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఓసి జనరల్ 200, బిసి, ఎస్సీ ఎస్టీ, ఇడబ్ల్యూ ఎస్ వారికి 125 రూపాయలు ఫీజు చెల్లించవలసి ఉంటుందని ఆమె తెలిపారు, ఆరవ తరగతిలో 100 సీట్లు ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ వాణికుమారి కోరారు.

## బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామంలో విషాద ఘటన




**బెజ్జంకి,జనవరి 31 (మన వార్త ప్రతినిధి )**కన్నతల్లిని కుమారుడిని చంపి ఆ తరువాత తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కన్నతల్లిని, కుమారుడుని చంపి ఆ తర్వాత తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ యొక్క సంఘటనపై స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జక్కని సత్యనారాయణ వడ్లూరు గ్రామంలో హోటల్ నిర్వహిస్తూ గత కొన్ని రోజులు నుండి వారి యొక్క కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు. శనివారం ఆయన భార్య కరీంనగర్ ఆసుపత్రికి పన్ను నొప్పి ఉందని వెళ్ళిందని తెలిపారు. తిరిగి మళ్లీ వడ్లూరు గ్రామానికి వచ్చేసరికి ఇంట్లో కుమారుడు నరేష్(38) జక్కని సత్యనారాయణ తల్లి శారద (80) రక్త గాయాలతో చనిపోయి ఉన్నారు. మరో క గదిలో జక్కని సత్యనారాయణ(65)సంవత్సరాలు ఇంట్లో ఉడివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో చూసిన సంఘటనను సత్యనారాయణ భార్య చుట్టుపక్కల వారికి తెలియజేయడంతో, చుట్టుపక్కల వారు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రేష్మి పేరు మాల్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి,సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, బెజ్జంకి ఎస్సై సౌజన్య సంఘటన స్థలానికి చేరుకొని, ఆత్మహత్య చేసుకున్న సత్తయ్య నివాసాన్ని తనిఖీ చేసి కీలక ఆధారాలు సేకరించి, కేసులు అన్ని కోణాల్లో నిక్ష్పక్షపాతంగా విచారిస్తున్నామని త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని సిద్దిపేట సిపి రష్మీ పేరులాల్ తెలిపారు.

# ఆరోగ్యానికి ఉత్సాహాన్నిచ్చే అల్లం టీ



**డెస్క్** రోజువారీ పానీయంగా అల్లం టీకి పెరుగుతున్న ఆదరణ నేటి బిజీ జీవనశైలిలో అలసట, ఒత్తిడిని తగ్గిస్తూ శరీరానికి ఉత్సాహం ఇచ్చే పానీయాలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో అల్లం టీకి ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. టీకి ఉండే ఉత్సాహంతో పాటు అల్లంలో ఉన్న సహజ ఔషధ గుణాలు కలిసి ఈ పానీయాన్ని ఆరోగ్యకరమైన ఎంపికగా మార్చాయి. ఉదయం లేదా సాయంత్రం అల్లం టీ తాగితే శరీరం చురుకుగా మారి, పనిపై దృష్టి పెరుగుతుందని చాలామంది అనుభవం చెబుతున్నారు.జీర్ణక్రియ, రోగనిరోధక శక్తికి మేలు అల్లంలో ఉండే సహజ తైలాలు, యాంటీఆక్సిడెంట్లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గడంలో అల్లం టీ ఉపశమనంగా మారుతుందని సూచిస్తున్నారు. అలాగే అల్లం శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుందని, తరచూ జలుబు, దగ్గు వచ్చే వారికి ఇది మంచి పానీయమని వైద్యులు పేర్కొంటున్నారు. వాతావరణ మార్పుల సమయంలో అల్లం టీ తాగడం శరీరాన్ని రక్షించడంలో తోడ్పడుతుందని అంటున్నారు. చలి, నొప్పులు, అలసటకు ఉపశమనం చలికాలంలో అల్లం టీ శరీరానికి వేడి అందించి చలి ప్రభావాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు. గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యల్లో అల్లం టీ తాగితే ఉపశమనం లభిస్తుందని అనేక మంది అనుభవం. అంతేకాదు, కండరాల నొప్పులు, తలనొప్పి, మానసిక అలసటను తగ్గించడంలో కూడా అల్లం టీ ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రోజువారీ పనుల ఒత్తిడిలో ఉన్నవారికి అల్లం టీ తక్షణ ఉత్సాహాన్ని ఇస్తుందని చెబుతున్నారు. పరిమితి పాటిస్తేనే పూర్తి ప్రయోజనం అల్లం టీ ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, అధికంగా తాగడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ అల్లం వాడితే కొందరిలో ఆమ్లత్వం, కడుపులో మంట వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో బలమైన అల్లం టీ కొందరికి ఇబ్బంది కలిగించవచ్చని సూచిస్తున్నారు. కాబట్టి తగిన మోతాదులో, తక్కువ చక్కెరతో లేదా చక్కెర లేకుండా అల్లం టీ తాగితేనే దీని వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## కాఫీ తాగే ముందు నీరు తాగితే ఆరోగ్యానికి మేలు




**డెస్క్,** చాలామంది నిద్రలేవగానే కాఫీ లేదా టీ తాగే అలవాటు కలిగి ఉంటారు. అయితే ఆరోగ్య నిపుణుల మాటల్లో చెప్పాలంటే, ఉదయం లేవగానే తాగాల్సిన తొలి పానీయం కాఫీ కాదు, నీరే కావాలి. రాత్రి నిద్ర సమయంలో శరీరం గంటల తరబడి నీరు తీసుకోకుండా ఉంటుంది. ఈ కారణంగా ఉదయం శరీరం స్వల్పంగా డీహైడ్రేషన్‌కు గురవుతుందని వైద్యులు చెబుతున్నారు. అలాంటి సమయంలో ముందుగా ఒకటి లేదా రెండు గ్లాసుల నీరు తాగితే శరీరం మళ్లీ హైడ్రేట్ అయి, అంతర్గత వ్యవస్థలు చురుకుగా పనిచేయడం ప్రారంభిస్తాయని సూచిస్తున్నారు.చిన్న అలవాటు □ పెద్ద ఆరోగ్య లాభం కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని, కానీ దాన్ని తాగే విధానంలో చిన్న మార్పు చేసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు. రోజూ ఉదయం లేవగానే ముందుగా నీరు తాగడం, ఆ తర్వాత కొద్దిసేపటికి కాఫీ తీసుకోవడం అలవాటు చేసుకుంటే కడుపు సమస్యలు తగ్గడమే కాకుండా శరీరం మొత్తం చురుకుగా ఉంటుందని చెబుతున్నారు. ఈ చిన్న అలవాటు దీర్ఘకాలంలో మంచి ఆరోగ్యాన్ని అందించగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## శివకార్తికేయన్ 'పరాశక్తి' ఓటీటీలోకి స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్..!




**హైదరాబాద్** కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్, టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల జంటగా నటించిన భారీ పీరియాడికల్ పొలిటికల్ డ్రామా 'పరాశక్తి' డిజిటల్ విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుని ఫిబ్రవరి 7 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. టాలెంటెడ్ దర్శకురాలు సుధా కొంగర తెరకెక్కించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 10న థియేటర్లలో విడుదలైంది. 1960ల నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో అద్భుతమైన నిర్మాణ విలువలతో సినిమాను రూపొందించారు. శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది 25వ సినిమా కాగా సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌కు ఇది 100వ చిత్రం కావడం విశేషం. జయం రవి ప్రతినాయకుడిగా నటించగా అథర్వ మురళి కీలక పాత్రలో కనిపించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనను అందుకుంది. సుమారు 150 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం థియేటర్లలో ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయింది. దీంతో విడుదలైన నాలుగు వారాల్లోనే ఓటీటీలోకి వస్తోంది. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఈ యాక్షన్ డ్రామాను ఇంటి నుంచే ఆస్వాదించవచ్చు.

## టాలీవుడ్ డ్యాన్సర్లకు రామ్ చరణ్ అండ..



**హైదరాబాద్** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌కు చెందిన సుమారు 500 మంది సభ్యులు మరియు వారి కుటుంబాలకు ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ అందించే బాధ్యతను స్వీకరించారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చుతూ హెల్త్ కార్డుల పంపిణీకి సంబంధించిన ప్రతిపాదనను తాజాగా ఆమోదించినట్లు సమాచారం. ఈ పథకం కోసం సుమారు రూ.50 లక్షల వరకు వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. సినీ షూటింగ్‌లలో ప్రమాదాలను ఎదుర్కొంటూ పనిచేసే డ్యాన్సర్లు అనారోగ్యం లేదా ప్రమాదాల సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో చరణ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి డ్యాన్సర్ కుటుంబానికి సమగ్ర ఆరోగ్య బీమా అందేలా ఈ పథకాన్ని రూపొందించారు. తన భార్య ఉపాసన కొణిదెలతో కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న రామ్ చరణ్, సామాజిక బాధ్యతలో మెగాస్టార్ చిరంజీవి బాటలోనే ముందుకు సాగుతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భారీ సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ సినీ కార్మికుల భద్రత కోసం ముందుకు రావడంపై డ్యాన్సర్ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో 500కు పైగా కుటుంబాలకు వైద్య భరోసా లభించగా, చరణ్‌ను రియల్ లైఫ్ హీరోగా పరిశ్రమ కొనియాడుతోంది.

## కెప్టెన్‌గా మెరుస్తున్నా గుర్తింపు తగ్గిందేనా?



**ముంబై** టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌కు తగిన గుర్తింపు లభించడం లేదని భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డారు. అతని నాయకత్వంలో రోహిత్ శర్మ ఛాయలు కనిపిస్తున్నాయని, జట్టును సమర్థంగా ముందుకు నడిపిస్తున్నాడని ప్రశంసించారు. రోహిత్ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన సూర్య, ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా జట్టును విజయాల బాట పట్టించాడని పఠాన్ తెలిపారు. అతని నాయకత్వంలో భారత్ 41 టీ20 మ్యాచ్‌లు ఆడి 31 విజయాలు సాధించడం విశేషం. అలాగే 2025 ఆసియా కప్‌ను కూడా కైవసం చేసుకోవడం అతని కెప్టెన్సీ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే జట్టు విజయవంతంగా కొనసాగుతున్నప్పటికీ, వ్యక్తిగత ప్రదర్శన విషయంలో సూర్య విమర్శలను ఎదుర్కొంటున్నాడు. ముఖ్యంగా 2025లో ఆడిన 21 మ్యాచ్‌లలో కేవలం 218 పరుగులు మాత్రమే చేయడంతో అతని ఫామ్‌పై ప్రశ్నలు తలెత్తాయి. టీ20 ప్రపంచకప్ ముందు సూర్యకుమార్ తన బ్యాటింగ్‌తో మళ్లీ ఫామ్‌లోకి రావాల్సిన అవసరం ఉందని పఠాన్ సూచించారు. కెప్టెన్‌గా అతనికి వరల్డ్‌కప్‌లో స్థానం ఖాయం అయినప్పటికీ, పరుగులు చేసి తన అసలు సత్తా ఏమిటో నిరూపించుకోవాల్సిన సమయం ఇదేనని అభిప్రాయపడ్డారు.

## సెమీస్ బెర్త్ కోసం దాయాదుల మహా సమరం



**ముంబై** అండర్-19 ప్రపంచకప్ 2026లో సెమీ ఫైనల్ బెర్త్ కోసం భారత్-పాకిస్థాన్ జట్లు హై వోల్టేజ్ పోరుకు సిద్ధమయ్యాయి. ఆదివారం బులవాయో వేదికగా జరిగే ఈ సూపర్ సిక్స్ మ్యాచ్‌పై ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు చేరుకోగా, మిగిలిన ఒక్క స్థానానికి ఈ దాయాది దేశాలు పోటీ పడుతున్నాయి. గ్రూప్-2 పట్టికలో ఆయుష్ మాత్రే నేతృత్వంలోని భారత్ రెండో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ మూడో స్థానంలో ఉంది. ఇంగ్లండ్ 8 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. దీంతో భారత్-పాక్ మ్యాచ్ వర్చువల్ నాకౌట్‌గా మారింది. భారత్ ప్రస్తుతం రెండు పాయింట్ల ఆధిక్యంతో పాటు +3.337 నెట్ రన్‌రేట్ కలిగి ఉండటం పెద్ద బలం. పాకిస్థాన్‌పై గెలిస్తే గ్రూప్ టాపర్‌గా నిలిచి సెమీస్‌లో ఆఫ్ఘనిస్థాన్‌ను ఎదుర్కొంటుంది. ఓడిపోయినా మెరుగైన రన్‌రేట్ కారణంగా భారత్ అవకాశాలు పూర్తిగా ముగిసిపోవు. పాకిస్థాన్ పరిస్థితి మాత్రం క్లిష్టంగా మారింది. సెమీస్ చేరాలంటే కేవలం విజయం సరిపోదు; భారీ తేడాతో గెలవాలి. ముందుగా బ్యాటింగ్ చేస్తే కనీసం 85 పరుగుల తేడాతో గెలవాలి. ఛేజింగ్ చేస్తే లక్ష్యాన్ని చాలా తక్కువ ఓవర్లలోనే చేరుకోవాలి. ఈ సమీకరణాలు సాధిస్తేనే పాక్‌కు నాకౌట్ ఆశలు నిలుస్తాయి. సూపర్ సిక్స్ నిబంధనల ప్రకారం అర్హత సాధించిన జట్లపై గెలిచిన పాయింట్లనే పరిగణనలోకి తీసుకోవడంతో పాకిస్థాన్ రెండు పాయింట్లు వెనుకబడింది. ఈ మ్యాచ్ ఫలితం ఇంగ్లండ్ సెమీస్ ప్రత్యర్థిని కూడా నిర్ణయించనుంది. భారత్ గెలిస్తే ఇంగ్లండ్ ఆస్ట్రేలియాతో, పాక్ గెలిస్తే ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడుతుంది. గత ఏడాది అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్‌ను ఓడించి ట్రోఫీ గెలిచిన పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఇప్పుడు భారత్ ముందుంది. సెమీస్ టికెట్ కోసం జరగనున్న ఈ పోరు అభిమానులకు ఉత్కంఠభరిత మ్యాచ్‌గా నిలవనుంది.

## టీమ్ ఇండియా ఖాతాలో మరో ఘన విజయం

## సిరీస్ కైవసం...



**తిరువనంతపురం, జనవరి 31 :** న్యూజిలాండ్‌తో జరిగిన చివరి టీ20లో టీమ్ ఇండియా అద్భుత ప్రదర్శనతో 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 272 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచగా, ఛేదనకు దిగిన న్యూజిలాండ్ జట్టు 225 పరుగులకే పరిమితమైంది. భారత బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించి పరుగుల వరద పారించారు. ముఖ్యంగా ఫిన్ అలెన్ 80 పరుగులతో ప్రతిఘటించినప్పటికీ, భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు కివీస్ నిలవలేకపోయింది. నిర్ణీత ఓవర్లు ముగిసే సరికి లక్ష్యానికి దూరంగా నిలిచింది. బౌలింగ్‌లో భారత జట్టు సమష్టిగా రాణించింది. అర్ష్‌దీప్ 5 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్ క్రమాన్ని కుదేలు చేయగా, అక్షర్ పటేల్ 3 వికెట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. దీంతో భారత్ సిరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకుని అభిమానులను ఆనందంలో ముంచెత్తింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com